# సృష్టి యొక్క ప్రథమ ఫలములు

## First Fruits of Creation

**వాక్యభాగము:** యాకోబు 1:16-18.

I. **ఉపోద్ఘాతము:** యాకోబు 1:16, 17. "నా ప్రియ సహోదరులారా, మోసపోకుడి. శ్రేష్టమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతివరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రి యొద్దనుండి వచ్చును; ఆయన యందు ఏ చంచలత్వమైనను గమనాగమనము వలన కలుగు ఏఛాయయైనను లేదు." యాకోబు యొక్క ఈ వాక్యము; "దేవుడు కీడు విషయమై శోధింపబడనేరడు; ఆయన ఎవనిని శోధింపడు" 1:13 అను వాక్యమునకు "నాణెమునకు అవతలివైపు" చూపిస్తున్నట్లుంది. అది ఆయన ఆలోచన సరళిని, వ్యతిరేకర్థము (negative) నుండి అనుకూల (positive) అర్థములోనికి కదిలిస్తుంది. దయచేసి ఇంతకముందు పాఠాన్ని మరొకసారి చూడండి. ఈ వాక్య భాగానికి మనమడుగ వలసిన ప్రశ్న: "క్రైస్తవులకు అవసరమైన, దేవుని నుండి పొందవలసిన శ్రేష్టమైన మరియు సంపూర్ణమైనవరములు ఏమిటి?" యాకోబు "జ్యోతిర్మయుడగు తండ్రి" అని పరిచయం చేయటంలో ఈ కిటుకు (clue)ను మనము కనుగొనవచ్చును. తండ్రి క్రైస్తవులను తన పిల్లలని/సంతానమని చెబుతున్నాడు (గలతీ. 4:4-7). సంతోషముగా ఉండుటకొరకు, పిల్లలు వారి సహజావసరతలను ఎలా సంతృప్తిపరచుకోవాలో దాని గురించి జ్ఞానవృద్ధి పొందవలసిన అవసరం ఉంది. యేసు ద్వారా తండ్రి మనకను గ్రహించిన జీవితాన్ని గూర్చి క్రైస్తవులు జ్ఞానవృద్ధి పొందవలసిన అవసరం ఉందని ఈ లేఖనములో జ్యోతి (వెలుగు=lights), సూచించవచ్చును (యోహాను 1:3, 4; 1 థెస్స. 5:5; హెబ్రీ. 12:22-24; 1 యోహాను 1:5). దేవుడు మార్పులేని వాడు అలాగే దేవుడు - మానవులను సృజించిన విధానం మారదు.

పరలోకములో ఉన్న క్రైస్తవుల తండ్రి నుండి వస్తున్న "శ్రేష్టమైన, సంపూర్ణమైన వరముల"పై యాకోబు పరిష్కారం ఇవ్వనందున, అతడేమి చెప్పాడో గ్రహీతలు అర్థంచేసికొనినారని మనము అనుకొనవచ్చును. పత్రిక చదువుటకు ఒక సూత్రం, "గ్రహీతలకు ఏమి తెలుసో అది మనం తెలిసికొనవలెను." అతడు ఆ పత్రికను బట్వాడా చేసిన సమయములో సంఘ సభ్యులు ఎలా అర్థం చేసికొనవలెనని యాకోబు అనుకొనినాడో అలాగే మనము ఇతర అంశములు అర్థం చేసి కొనుటలో సహాయ పడుటకు ఇది ఉపయోగపడుతుంది. ఈ పాఠములో వాక్య భాగాన్ని మనం చదువు టలో మనకు సహాయపడు, యాకోబు స్పృశించిన కొన్ని సంగతులు క్రిందివ్వబడినవి.

**A. అవలోకనము (preview):** దేవుని ఆత్మీయ స్వేచ్ఛా సూత్రములను, లేక జీవనియ మములను మరియు ఈ పత్రికలోని మొదటి మూడు అధ్యాయములలో క్రైస్తవుల ఆత్మీయ ఎదుగుదల కొరకు అతని అభ్యాసములను యాకోబు వివరించినాడు (యాకోబు 1:25; 2:12). కొందరు సంఘ సభ్యులు వారి సహజ అవసరతలలో కొన్ని తృప్తిపరచబడక పోవుట వారు కనుగొన్నారు. వారు, వారిలో వారు అంతర్మ ధనములో చిక్కుకొన్నారు, మరియు అది సంఘములోనికి ప్రవహిస్తూ ఉంది (యాకోబు 4:1-3 చూడు). వారు, మనందరివలెనే, మనిషిలో దేవుడు సృజించిన అవసరతలను తృప్తిపరచుకొనుటకు నిజజీవితానుభవములలో నిమగ్నమవుటకు ప్రయత్నిస్తున్నారు. వారు దేవుని సహాయం కొరకు అడిగిఉంటారు; అయితే, కొందరు దేవుని జ్ఞానం కొరకు అడిగే అలవాటును కలిగియుండలేదు. ప్రాథమికంగా, వారు కావాలని కోరుకొను దానిలో తప్పేమి ఉండదు. కొన్ని సార్లు వారికి అవసరమైన విషయాల కొరకు దేవుని అడుగుతారు, అయినప్పటికి, వారి ఉద్దేశాలు తప్పుగా ఉంటాయి. ఒకవేళ వారు, అనేకమంది ఇతరుల వలె, వారి సహజ అవసరతలకు, దురాశలకు మధ్య తేడాను గూర్చి-గందరగోళం పడి ఉంటారు.

తరచుగా సహజ కోరిక తీర్చుకొను ప్రయత్నములో దురాశ అభివృద్ధి చెందుతుంది. తినటం మంచిదే, అధికంగా తినటం తిండిబోతుతనం అవుతుంది. దురాశ తృప్తిపరచబడనేరదు. మనమెంతెక్కువగా మన దురాశను తృప్తిపరచ ప్రయత్నిస్తామో అంతెక్కువగా అది ఇంకా అడుగుతుంది, (పది కోట్లు సంపాదించినా ఇంకా కావాలం టుంది). ఇది చివరకు "మన" లోపలనే పెద్ద రణరంగం అవుతుంది. యాకోబు సంబోధించిన కొందరు సంఘ సభ్యులలో ఈ సంక్షోభం చురుకుగా ఉంది; కాబట్టి, వారి లోపలి పోరాటాలు క్రీస్తు శరీరములో బహిరంగ పోరాటాలయ్యాయి. వారి కార్యసాధనలు సాంఘిక అవసతరలు తృప్తిపరచుకొనుటకు వారికి సంఘ సహాయం అవసరమయినది, అయితే కొందరు సభ్యులు "సహజఅవసరతలను తీర్చు కొనుటకు" బదులు "దురాశ తీర్చుకొను" వారౌతున్నారు.

మానవ జాతిలో దేవుడు సృజించిన అవసరతలు తీర్చబడాలి, అయితే మనము విజయం సాధించటానికి దేవుని జ్ఞానమందు విశ్వాసముంచాలి.

**B. జ్ఞానము సంపాదించుటకు రెండు మూలాధారాలు:** ఒక ఆధారం మనకు సమా ధానాన్ని ఇస్తుంది, మరియు మనము సమాధానకర్తలముగా అభివృద్ధి చెందుటకు సహాయపడుతుంది (యాకోబు 3:17). రెండవది, సంక్షోభాన్ని తీసికొనివస్తుంది ఇంకా జగడగొండులను, ఒక వేళ, నరహంతకులను కూడ అభివృద్ధి చేస్తుంది.

1. పై నుండి వచ్చు జ్ఞానము (యాకోబు 1:5; 3:17):
   - ఎ. మన సహజ అవసతరల కొరకు తృప్తిని, లేక తృప్తి పొందుదుమన్న ఆశను కనుగొనే వరకు మనలో మనం ఎప్పటికి సమాధానాన్ని కలిగిఉండలేము. యాకోబు 3:13.
   - బి. మనం మన దురాశను గుర్తించాలి మరియు చట్టవిరుద్ధ కోర్కెలు తీర్చుకొను ఏర్పాట్లను మానుకోవాలి (యాకోబు 1:13-15, 21).

సి. మనము సత్యమును వినవలసిన అవసరం ఉంది మరియు సిలువ యందలి కృపలలో విశ్వాసమును అభివృద్ధి చేసికొనవలెను (యాకోబు 5:20). అయినప్పటికి, మనము రాజసంబంధమైన జీవనియమము ప్రకారము దేవుడు మనలను ఎలా సృజించినాడో ఆయనకు తెలుసు కాబట్టి ఆయన జ్ఞానమునందు మనము విశ్వాస ముంచాలి (చూడు, యాకోబు 1:25; 2:8, 12; 1 కొరింథీ. 1:20, 21, 30, 31; 3:18-20).

2. లోక జ్ఞానము:

ఎ. ప్రజలు దేవుని వాక్యము విని, దానిని వారి మతము కొరకు బోధించు కొనవచ్చును, అయినప్పటికి, వారు విన్నది వారి అలవాట్లలో ఎప్పుడూ కనిపించదు. విశ్వాసాన్ని గురించి యాకోబు బోధలను వారు వారి మతములో కోల్పోతూ ఉండవచ్చును. క్రైస్తవ ప్రవర్తన మన వ్యక్తిగత గుర్తింపునకు అద్దము వంటిది (యాకోబు 1:22-26; 2:14-19).

బి. ప్రపంచములో స్థాయీ గుర్తింపు కొరకు సాంఘికమైన తరగతి అంత రముల పద్ధతి, మేము“పై స్థానం”లో ఉన్నామని చెప్పుకొనువారి స్వార్థపర ఆశలను నెరవేర్చుకొనుట కొరకు సమాజాల జ్ఞానం ద్వారా అభివృద్ధి చెందినది (యాకోబు 2:1-4; 3:14).

సి. “నేను ఇది చేయగలను” అను వైఖరి (యాకోబు 4:13-16).

డి. భౌతిక సంపద ద్వారా భద్రతను వెదకుట (యాకోబు 5:1-6).

**II. పాఠము:**

ఈ పత్రిక క్రైస్తవులకు వ్రాయబడినది. క్రైస్తవులు సంఘములో మాత్రమే పని కలిగియుంటారు; కాబట్టి, క్రీస్తు శరీరములో సభ్యులమై యుండి మన సహజ- అవసరతలకు మనవంతు సహకారం ఎలా చేయగలమో ఆలోచించాలి. సంఘము క్రీస్తు శరీరముగా పనిజేస్తుంది. మన రాజైన, యేసుక్రీస్తు నాయకత్వం క్రింద దేవుని సువార్తీకరణ ప్రణాళికలో సంఘము పని చేయాలి (మత్తయి 28:18-20; అపొ. కార్య. 8:4; 1 కొరింథీ. 15:58; 2 పేతురు 1:8). సంఘము, శిరస్సైన యేసుక్రీస్తు యొక్క శరీరము, ప్రతి సంఘ సభ్యుడు తన సహజ అవసరతలకు తృప్తిని కనుగొనుటలో సహాయము చేయుటకు పనిచేస్తుంది. అపొస్తలుడైన పౌలు “ఒకని భారముల నొకడు భరించి, యీలాగు క్రీస్తు నియమమును పూర్తిగా నెవవేర్చుడి” (గలతీ. 6:2) అని చెప్పినాడు.

**ఎ. క్రీస్తు ద్వారా దేవుని జ్ఞానము చేత ఒకరికొకరు సహాయం చేసికొను కొన్ని మార్గములు క్రిందివ్వబడినాయి:**

1. ఆహారము, వస్త్రములు మరియు నివాసము:

ఎ. తాత్కాలిక సహాయము: (2:15-17)

1). “పని చేయనివాడు భోజనం చేయకూడదు” (2 థెస్స. 3:10).

2). క్రైస్తవుని గురి భౌతికవసరతలలో స్వతంత్రముగా నుండుట (1 థెస్స. 4:11, 12).

3). మొదటి శతాబ్దపు సంఘము ధర్మకార్యములు చేసినది (అపొ. కార్య. 4:34, 35; 1 కొరింథీ. 16:2).

బి. ఒక ప్రత్యేక సభ్యుని కొరకైన శాశ్వత సహాయము చేయుపని, యేసు దేవుని కొరకు నిర్మించిన సంఘానిది (యాకోబు 1:27; 1 తిమోతి 5:3-10, 17, 18).

2. సాంఘికావసరతలు: “మీ పాపములను ఒకనితో నొకడు ఒప్పుకొనుడి” (యాకోబు 5:16).

ఎ. ఆటస్థలము సమాన స్థాయిపై సాంఘీకరించబడుతుంది (యాకోబు 1:9-11; 2:1-11).

బి. “సహోదరులు ఒకనికి విరోధముగా ఒకరు మాట్లాడకూడదు” (యాకోబు 4:11, 12).

3. భద్రత: “ప్రభువు దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి, అప్పుడాయన మిమ్మును హెచ్చించును” (యాకోబు 4:10).

ఎ. ప్రస్తుతం: జబ్బులు, ఇతర అవసరతలు (యాకోబు 5:13-18; చూడు1 కొరింథీ. 12:25-27).

బి. నిత్యత్వములో: “ప్రభువు రాకడవరకు ఓపిక కలిగియుండుడి” (యాకోబు 5:7). దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనుడి (యాకోబు 2:5).

సి. యాకోబు, “లోపల నాటబడి రక్షించుటకు శక్తిగల వాక్యము” అని చెప్పినాడు (యాకోబు 1:21). పౌలు, “భయముతోను వణకుతోను మీ సొంత రక్షణను కొనసాగించుకొనుడి” ఫిలిప్పీ. 2:12 అనిచెప్పినాడు.

4. సాధన:

ఎ. “ఆయన తాను సృష్టించిన వాటిలో మనము ప్రథమఫలముగా ఉండునట్లు...” (యాకోబు 1:18).

బి. “విశ్వాస పరీక్ష” వలన ఆత్మీయ ఎదుగుదల (యాకోబు 1:2-4).

సి. జీవ కిరీటము (యాకోబు 1:12).

డి. దేవుని నీతిని నెరవేర్చుట (యాకోబు 1:20; 3:18).

ఇ. సంఘములో నాయకులు (యాకోబు 5:14). పెద్దలు:

1. బోధించాలి (3:1).

2. ఉపదేశించాలి (5:19, 20).

**బి. మహిమ కొరకు మానవ సహజ అవసరం:**

1. దేవుడు మనుష్యులందరిని, తన పోలికలో క్రీస్తు ద్వారా సృజించాడు. ఇది మన శక్తి (యాకోబు 3:9 చూడు కొలొస్స. 1:15, 16).

2. క్రైస్తవ విశ్వాసము, " మహిమా స్వరూపియగు మన ప్రభువైన యేసుక్రీస్తు" యాకోబు 2:1 నందు దృష్టి పెట్టవలసిన విషయం. క్రొత్త నిబంధనలో దేవుడు అనుగ్రహించిన జీవనియమము యేసు యొక్క మహిమ (1 యోహాను 1:2). మన ఆత్మలు దేవుని కుమారులుగా ఎలా అభివృద్ధి చెందుతాయో జీవనియమము వివరిస్తుంది (కొలొస్స. 1:27).

3. దేవుడు సృష్టిని చేయకమునుపు, ఇప్పుడు క్రైస్తవులు తన కుమారులు కుమార్తెలుగా మహిమగల పాత్రలు పోషిస్తూ నిత్యకుమారులుగా ఉండాలని ఏర్పాటు చేశాడు హెబ్రీ. 2:10. (1 కొరింథీ. 2:7; ఎఫెసీ. 1:4, 5; రోమా 8:28-30; 2 కొరింథీ. 6:18). మన దేహాలు స్త్రీ లేక పురుషులుగా గుర్తింప బడతాయి .

4. విశ్వాసులైన క్రైస్తవుల యొక్క మహిమ కొరకైన సహజ అవసరం, "జీవ కిరీటము," మరియు "దేవుని రాజ్యము" స్వాస్థ్యముగా పొందినప్పుడు తృప్తిపర చబడుతుంది (యాకోబు 1:12; 2:5; 1 పేతురు 1:7).

5. యేసుక్రీస్తు క్రైస్తవుల **నూతన జన్మనందు** సిలువలో మూల్యం చెల్లించుట మరియు ఇప్పుడు మనం **విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట**, అను వాస్తవముపై దేవుని మహిమగల కుమారుల పాత్ర ఉచిత బహు మానము అవుతుంది (యాకోబు 1:18; 2:23; రోమా 6:22).

6. మహిమ, రెండు మానవ అవసరతలు కలిసియుంటుంది. "ఎ." జాబితాలోని 2, 4 పాయింట్లను చూడండి. అవి సాధన మరియు సాంఘిక-అంగీకారము. మనం సాధించాలనుకొన్న గురిలో ఇతరుల ద్వారా అంగీకరింపబడుట. "ఇతరులు" అను దానిలో దైవత్వము కూడ చేరి ఉన్నదని దయచేసి గమనించుము.

ఎ. "దేవుని విశ్వాస పరీక్ష," కుమారత్వ అభివృద్ధి ప్రణాళికను అంగీకరించు క్రైస్తవుల గురి "సంపూర్ణ మానవులగుట" (యాకోబు 3:2). ఇప్పుడు-మనం "మహిమ, ఘనత మరియు అక్షయతను" వెదకుచున్నాము - (రోమా 2:7). క్రైస్తవులు సాధించువారు.

బి. విశ్వాసులైన క్రైస్తవులు స్వత్వ్రతించుకొను నిత్యజీవము, లేక జీవకిరీటము, తీర్పు దినాన ప్రధానం చేయబడతాయి. యేసుక్రీస్తు, బోధలు తీర్పుకు ప్రామాణికముల వుతాయి (యాకోబు 4:12; 5:9; యోహాను 12:48-50). దేవుడు మనలను తన నిత్య కుమారులుగా అంగీకరించి, మనం పొందాలని ప్రయత్నిస్తున్నా వాటిని ఇస్తాడు. అవి "మహిమ, ఘనత మరియు సమాధానము." రోమా 2:10. మనం నిత్యజీవాన్ని స్వతంత్రించు కొన్నప్పుడు వీటినే మనం పొందేది. (రోమా 2:7, 10 మరల చదవండి).

**III. యాకోబు 1:18లో యాకోబు ఆలోచనతో కదలుట:**

"క్రీస్తునందు" దేవుని సంఘ సభ్యులు దేవుని సృష్టింతటిలో" ప్రథమ ఫలాలు" అను సంగతిని యాకోబు వారికి మనకు కూడ గుర్తు చేస్తున్నాడు. క్రైస్తవులు గుణవంతమైన ఈ ఫలాన్ని సంతోషంగా అనుభవిస్తారు ఎందుకంటె, మన ప్రవర్తన, వ్యక్తిత్వములో నీతిమంతులుగా తీర్చబడుటలో మనము "ఆత్మ యొక్క ప్రథమ ఫలములము" (యోహాను 7:37-39; రోమా 8:23; గలతీ. 5:16, 17; 2 థెస్స. 2:14). భూమిమీద అంత్యదినాలలో ప్రభువు, క్రీస్తు అయిన యేసుతో పరిశుద్ధాత్మ యొక్క సహకారమును గూర్చి యోవేలు ప్రవచనపు సందర్భములో దీనిని అర్థం చేసికొనవచ్చును (అపొ. కార్య. 2:17, 36). దేవుడు తన వాక్యముద్వారా మనలను కనుటకు ఎన్నుకొన్నప్పుడు మనము ఈ ఘనుల సభలో భాగస్తులమవుతాము (యాకోబు 1:18). "కనుట" అనే క్రమము దేవుని వాక్యాన్ని విని విశ్వసించుటతో ప్రారంభమవుతుంది. యాకోబు 15, 18 వచనములలో apokueo అనుగ్రీకు మాటవాడాడు. దీని అర్థం kueo అనగా గర్భము ధరించుట. కాబిట్టి "దేవుని స్వచిత్తప్రకారం," ఆత్మీయంగా చనిపోయిన ప్రజలకు "ఒక విధమైన ప్రథమఫలాలుగా" జీవమిస్తున్నాడు (zoe గ్రీకు, నిత్యజీవముగా తర్జుమా చేయబడినది). ఈ పత్రికను యాకోబు ఎవరికైతే సంబోధించినాడో ఆ పండ్రెండు గోత్రములవారు,* "సంఘముగా వారే దేవుని కుమారుల యొక్క వ్యవసాయంలో ప్రథమ ఫలములు అను సందర్భములో "ప్రథమ ఫలములు" అనగా అర్థం చేసికొని ఉంటారు;" తద్వారా, వారి జీవితాలు దేవునికి ప్రత్యేక బలులుగా అర్పింబడినవి (రోమా 12:1, 2).

అపొస్తలుడైన పేతురు" మీరు క్షయ బీజము నుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్యమూలముగా అక్షయ బీజము నుండి పుట్టింపబడినవారు" 1 పేతురు 1:22-23 అని చెప్పాడు. "పుట్టింపబడినవారు" (తిరిగి జన్మించినవారు) అను మాట anagennao అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినది. gannao అనగా 'జన్మించుట' ఖఋ అనుమాట యోహాను ఉపయోగించినట్లుగా 'తిరిగి' లేక 'పై నుండి' అని అర్థమవుతుంది (యోహాను 3:3). పేతురు "ప్రథమ ఫలములను" ఈ విధముగా వర్ణిస్తున్నాడు, "యేసుక్రీస్తు ద్వారా దేవునికి అనుకూలములగు

ఆత్మ సంబంధమైన బలులనర్పించుటకు పరిశుద్ధయాజకులుగా ఉండునట్లు, మీరును సజీవమైన రాళ్ళ వలె ఉండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు" 1 పేతురు 2:5. యోహాను ఇలా చెప్పాడు, " ఆయన నీతిమంతుడని మీరెరిగియున్న యెడల నీతిని జరిగించు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టియున్నాడని యెరు గుదరు" (1 యోహాను 2:29). యోహాను "ఆయన మూలముగా పుట్టియున్నాడు," అను వాక్య భాగాన్ని, యాకోబు తన పత్రికలో "ఆయన... తన సంకల్ప ప్రకారముకనెను" అను దానిని సూచించునట్లుగా వాడాడు (చూడు 1 యోహాను 4:7). దేవుని ప్రణాళికలో చివరి దశ యేసు తిరిగి వచ్చుట మరియు దేవుని విశ్వాసులైన-పిల్లలకు స్వాస్థ్యము బహుమానముగా ఇచ్చుట (1:12; 2:5; 4:12; 5:7).

* గమనిక: "పంద్రెండు గోత్రముల వారు" అని యాకోబు ఉపయోగించుట "దేవుని ఇశ్రాయేలుగా" సంఘమును గుర్తించు పద్ధతిలో వాడి ఉండవచ్చును (గలతీ. 6:16). తన మనస్సులో యూదా నేపథ్యపు సభ్యులు మాత్రమే ఉన్నట్లు అతని పత్రికలో ఏ సూచనా లేదు. "దేవుని ఇశ్రాయేలు" ఆత్మీయ ఇశ్రాయేలు వారు దేవుని చేత ఎన్నుకొనబడిన వారు కూడ (రోమా 9:6-8; 11:7). పేతురు తన పత్రిక యొక్క గ్రహీతలను, దేవుని చేత ఎన్నుకొనబడినవారుగా, దేవుని కుటుంబము మరియు దేవుని మందగా గుర్తించాడు (1 పేతురు 1:1; 4:17; 5:2). యాకోబు పెద్దల ద్వారా కాయబడుతున్న పరిపక్వత చెందిన క్రైస్తవులకు వ్రాశాడు (యాకోబు 5:14).

**IV. దయచేసి క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము:**

1. "మోసపోకుడి" అను యాకోబు హెచ్చరిక, ముందు ఉన్న లేఖనాలకు మరియు ఈ పాఠములో ఈ వాక్య భాగముకు మధ్య మార్పు చెందు వాక్యముగా ఎలా వాడబడినది?
2. క్రైస్తవులు "పై నుండి" పొందవలసిన కొన్ని శ్రేష్టమైన (గ్రీకు. agathos, అర్థం, దాని గుణములో ప్రయోజనకరమైనది) మరియు సంపూర్ణమైన వరముల జాబితా వ్రాయుము. నీ జాబితా తయారు చేస్తుండగ దయచేసి దీనిని మనస్సులో ఉంచుకొనుము. "దేవుడు మానవుని సృజించిన పద్ధతి, మనము సృజింపబడుట కొరకు ఆయన ఉద్దేశముతో అనుగుణ్యముగా ఉన్నది." ప్రజలందరూ దేవుని పిల్లలుగా ఉండాలని సృజింపబడినారు (ఎఫెసీ. 1:4-6; రోమా 8:29). ఈ సంబంధముతో, దేవుడు మనలో రూపించిన మన అవసరతల తృప్తి కొరకు మనుష్యులు దేనిని వెంటాడుతున్నారు దయచేసి ఆలోచించండి (చూడు. యాకోబు 4:1-3).
3. 15, 18 వచనాలలో యాకోబు పుట్టుకలను గూర్చి వాడిన ఆలోచనను వివ రించుము.
4. "ఏ చంచలత్వమైనను గమనాగమనము వలన కలుగు ఏ చాయయైనను లేదు," అను పదబంధములో దేవుని గురించి సూచిచబడినదేమిటి?
5. దేవుడు సృజించిన అన్నిటిలో, ఈ రోజున ప్రథమ ఫలాలు ఎవరు?